# కుల రహితమే సమాజ హితం



తాండూర్ వుదయము ఏప్రిల్ 19 తాండూర్ :78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని,కుల,మత పరమైన గౌరవాలు అవమానాలు ఇంకా ఎంతకాలం కొనసాగ వద్దంటూ సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొందించాలని పిలుపునిచ్చారు తాండూర్ పట్టణంలో పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు జిల్లా కుల,మత రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని ఈ రోజు ఖవూూ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి.మల్కయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ....

ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కుల,మత రహిత సాంస్కృతిక ఉత్సవాలు,పిలుపు నిచ్చారు.వికారాబాద్ జిల్లా లో కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని కుల,మత రహిత సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలని అయన అన్నారు.కుల రహిత సమాజాన్ని భారత రాజ్యాంగమే ఆకాంక్షించిందని కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని కులం మన దేశంలో కులపరమైన గౌరవాలు అవమానాలు కొనసాగిస్తుందని సాటి మనిషిని మనిషిగా చూడలేని నీచపు సంస్కృతి కులంలో దాగి ఉందని అన్నారు గ్రామీణ ప్రాంతాలలో కులాల వారిగా పండుగలు ఉత్సవాలు నిర్వహించబడుతూ కులాలను స్థిరీకరించే కృషి జరుగుతుందన్నారు.అనేక దేశాలు అనేక ఆధునిక పద్ధతులలో జీవనం కొనసాగిస్తుంటే మనదేశంలో మాత్రం నేటికీ కులం మతం పేరిట సాటి మనుషులను మనిషిగా గౌరవించని పరిస్థితి నెలకొందన్నారు వేల సంవత్సరాల మనుస్మృతి భావజాలం ప్రజల మెదలలో నరనరానా ఇమిడిపోయిందన్నారు.కుల రహిత సమాజం ద్వారా మాత్రమే భారతీయ సమాజం పురోభివృద్ధి చెందుతుందని చెప్పారు.కులరహిత ఉత్సవాలలో జానపద కళాకారులు డప్పు కళాకారులు వివిధ కలరూపల కళాకారులూ పాల్గొనాలని అన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు 10000 చొప్పున దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు.ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు.పుట్టుకతో వచ్చే కులం కులవివక్ష అంటరానితనం కొనసాగుతూ మతం మారారనే పేరుతో దళితులకు ఎస్సి హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు రావడం దళితులపై ముప్పేట దాడి చేయడమేనని అన్నారు మతకోణంలో తీర్పులు రావడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు రాజ్యాంగంలోని 25 ఆర్టికల్ 15 ఆర్టికల్ ను ఈ తీర్పు అవమానిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బెంచ్ కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు.కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సారధి కళాకారులు ఏప్రిల్ మొత్తం కుల వివక్ష అంటరానితనంపై ప్రజల్లో చైతన్యం చేయడానికి ప్రభుత్వమే విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.గరికపాటి నరసింహారావు అనే ప్రవచనకర్త పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోడిగుడ్డు పెట్టడంపై అహంకారపూరిత అవమానకరమైన వ్యాఖ్యానాలు చేశారని తక్షణమే తన వ్యాఖ్యాలను ఉపసంహరించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఆయనకు పద్మశ్రీ అవార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు.నేటికీ కులవివక్ష అంటరానితనం విచారకరమన్నారు.ఇటీవల కాలంలో 143 కుల దురహంకార హత్యలు వీడిసి ల పేరిట సాంఘిక బహిష్కరణలు దళితులపై దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని వీటిని అరికట్టడానికి ఉన్న చట్టాలు నీరుగార్చబడుతున్నాయని చెప్పారు.ప్రభుత్వాలు కులాలను ఓటు బ్యాంకుగా మార్చుకొని కులపరమైన దౌర్జన్యాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నదని చెప్పారు హిందువులందరూ బంధువులు అని చెప్పే సంఘాలు శ్రీరామనవమి వేడుకల్లో దళితులను నారాయణపేట షామీర్ పేటలలో గుడి నుండి ఎందుకు గెంటేశారో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. పశువులు సైతం ప్రేమించే గుణం ఉన్నవారు మనిషిని మాత్రమే హీనంగా చూస్తున్నారని విమర్శించారు.ఏప్రిల్ 22 న జిల్లా స్థాయి కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం లో చెప్పారు.వికారాబాద్ జిల్లా లోని వివిధ సంఘాలు మేధావులు శ్రేయోభిలాషులతో కలిసి సమిష్టిగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.ప్రాచీన కళల్లో దాగి ఉన్న అభ్యుదయకరమైన ప్రగతిశీలమైన వాటిని వెలికి తీసి ఆట పాట మాట ద్వారా మహనీయుల మాసంగా నిర్వహిస్తామని చెప్పారు జిల్లా లో వివిధ రకాల కవులు కళాకారులు మేధావులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య,ఎవీనూూ తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు సాదిక్,ఎమ్మార్పీఎస్ తాండూర్ టౌన్ అధ్యక్షులు బలరాం,నాయకులు రాజు,బాలరా జ్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు (వుదయం) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పటాన్చెరు సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.






# ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన వేడుకలు



దుబ్బాక, ఏప్రిల్ 19 ( వుదయం ) దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హబ్సిపూర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకుల మధ్య కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారికీ పార్టీ నాయకులు, ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లు గారి రామచంద్రారెడ్డి, 19వ వార్డు ఇంచార్జ్ సిరిసిల్ల నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## మిరుదొడ్డిలో చలివేంద్రం ఏర్పాటు




మిరుదొడ్డి, ఏప్రిల్ 19 (వుదయం) దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మిరుదొడ్డి మండలంలోని మార్కెట్ యార్డ్ వద్ద రైతుల దాహార్తి తీర్చేందుకు గంగాపురం మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ గజ్జెల సాయిలు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, తీవ్ర ఎండల సమయంలో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ గజ్జెల సాయిలు మాట్లాడుతూ, అవసరం లేకుండా ప్రజలు బయటికి రాకూడదని, ఈసారి ఎండలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహేందర్, కిష్టయ్య, నర్రా రాజు, డైరెక్టర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ సాధనకు నైపుణ్యాలే కీలకం: నిపుణుల వెల్లడి



గజ్వేల్, ఏప్రిల్ 19 (వుదయం ) గజ్వేల్ లో స్థానిక టివైఆర్ లైబ్రరీ, నాలెడ్జ్ సెంటర్‌లో ఆదివారం 'స్కిల్స్ రిక్వైర్డ్ ఫర్ జాబ్స్ అండ్ ప్లేస్‌మెంట్స్' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి వచ్చిన గణిత శాస్త్ర అధ్యాపకురాలు, మాజీ ప్లేస్‌మెంట్ హెడ్ జె. రాగసుధ, జె. శివ సాయినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అభ్యర్థులకు మార్గనిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, ప్లేస్‌మెంట్స్ సాధించే పద్ధతులపై వివరించారు.ఈ సందర్భంగా జిఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ వంటేరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టుదలతో శ్రమిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యమేనని యువతను ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత టివైఆర్ లైబ్రరీ వనరులు తమ సిద్ధతకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.

## వాహనదారులు, గ్రామస్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు -- ప్రజలకు ఉపశమనం



దౌల్తాబాద్ఏప్రిల్19(వుదయం): ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు, గ్రామస్తుల సౌకర్యార్థం గ్రామ బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు దాహార్తితో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చలివేంద్రంలో తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయడంతో పాటు, ప్రయాణికులకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా నిర్వహణ చేపట్టారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ శ్యామల, వార్డు సభ్యులు స్వామి గౌడ్, కురుమ స్వామి, పిట్ల స్వామి, వాటర్ మెన్ శ్రీకాంత్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మినీ కవితల పోటీలో సీతారాంపురం యువ కవికి ప్రోత్సాహక బహుమతి



పరకాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): తెలంగాణా సాహిత్య అకాడమీ సౌజన్యంతో, కవులు కళాకారుల ఐక్యవేదిక,జనగామ జిల్లా 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయ మినీ కవితల పోటీలో పరకాల విలీన సీతారాంపురంకి చెందిన యువ కవి "అచ్చర పోరు"అను శీర్షికన వ్రాసిన కవిత ప్రోత్సాహక బహుమతిగా నిలిచింది.. ఆదివారం జనగామలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రముఖ యక్షగాన కళాకారులు "పద్మశ్రీ" గడ్డం సమ్మయ్య, తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, ప్రముఖ కవి, కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా॥ నందిని సిధారెడ్డి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ స్మారక అవార్డు గ్రహీత నెల్లుట్ల రమాదేవి గారు మరియు సంస్థ నిర్వాహకులు తాటి హరీష్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ,సన్నిహితులు,తోటి కవులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# చలివేంద్రము ప్రారంభం



అనంతగిరి ఏప్రిల్ 19 వుదయం మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయం దగ్గర గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు చుండూరు అచ్చయ్య జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసినచలివేంద్రమును గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు ప్రారంభించినారు ఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సౌకర్యార్ధం త్రాగునీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చటం కొరకు ముందుకు వచ్చిన కీర్తిశేషులు చుండూరు అచ్చయ్య కుటుంబసభ్యులను అభినందించారు గ్రామ అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో కీర్తిశేషులు చుండూరు అచ్చయ్య కుటుంబసభ్యులు చుండూరు భారతమ్మ ,చుండూరు మురళి, సొసైటీ మాజీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు గ్రామపెద్దలు గద్దె రఘు కొల్లు సుబ్బారావు దాములూరి మురళి గద్దె రామారావు జొన్నలగడ్డ సైదులు మేళ్ళచెర్వు జకరయ్య గూడపూరి కోటయ్య బుర్రా నాగమల్లేశ్వరరావు బుర్రా రాజబాబు అల్లు నాగేశ్వరరావు గద్దె మురళి బుర్రా సైదులు వంశీ చుండూరి నరేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు




## శంకర్‌పల్లిలో హలో కిడ్స్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్



శంకర్‌పల్లి ఏప్రిల్ 19 (వుదయం) శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల బివిఆర్ గార్డెన్ రోడ్డు పక్కన హలో కిడ్స్ ప్లే స్కూల్ ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ శిరీష (చైల్డ్ సైకాలజిస్ట్) మాట్లాడుతూ ఈ పాఠశాలలో బడ్డింగ్ మైండ్స్ చైల్డ్ డెవలప్ మెంట్ సెంటర్ (ఓటి, బిటి, స్పీచ్ థెరపీ) వంటివి ఉంటాయని తెలిపారు. పాఠశాలలో ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్ కెజి, యూకేజీ, డే కేర్ క్లాసులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, వివరాలకు (7386295825, 8143364640) ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. స్కూల్ యాజమాన్యం మున్సిపల్ చైర్మన్, స్థానిక నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, కౌన్సిలర్లు అశోక్, గణేష్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పటాన్ చెరు, ఏప్రిల్ 19 (వుదయం) పేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పేర్కొన్నారు . ఆదివారం నాడు అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని లాలాబాయి కాలనీ శ్రీ ముద్గల ఈశ్వరాలయం ఆలయంలో శ్రీ ఆనంద చైల్డ్ అండ్ న్యూరో హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ కరణం, డాక్టర్ సుష్మ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, లాలాబాయి కాలనీ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్, హాస్పిటల్ సిబ్బంది,ట్రస్ట్ ప్రతినిధులు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుల ఘర్షణ



సంగారెడ్డి వుదయం సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఆదివారం తెల్లవారుజామున హైవేపై ఇద్దరు యువకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ (25), చాకలి ప్రశాంత్ (30)ల మధ్య మొదలైన వాగ్వాదం క్రమంగా తీవ్రరూపం దాల్చింది. కోపోద్రిక్తుడైన ఇమ్రాన్, ప్రశాంత్ తలపై రాయితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో కుప్పకూలిపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కంది 108 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన ప్రశాంత్‌ను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు సన్మానం



గజ్వేల్, ఏప్రిల్ 19 (వుదయం ) గజ్వేల్‌లో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా మహాసభ నిలుస్తుందని, వివిధ సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నామని తెలిపారు. "సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ" అని పేర్కొన్నారు.మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం డైరెక్టర్, మండల అధ్యక్షులు జగ్గాయగారి శేఖర్, పట్టణ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్, గోలి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై మొదటిసారి గజ్వేల్‌కు రావడంతో సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లోనే పల్లెల సర్వతోముఖాభి వృద్ధి

### జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ శేరి రాజేష్ రెడ్డి
### రాష్ట్ర సభ్యులు గండీడ్ నర్సింలు గౌడ్



బొంరాస్ పేట్:19-04-26(వుదయం ప్రతినిధి) సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం లో పల్లెల సర్వోతో ముఖాభివృద్దే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి,వీ+చీ=జుజు+టా రాష్ట్ర సభ్యులు గండీడ్ నర్సింలు గౌడ్ అన్నారు.ఆదివారం బొంరాస్ పేట్ మండల పరిధిలోని జానకం పల్లి మరియు ఎన్నేమీది తండా గ్రామ పంచాయతీలలో వారిరువురు నాయకులు పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జానకం పల్లి గ్రామ పంచాయతీలో వీ+చీ=జు+టా నిధులు 10లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను, ఎన్నేమీది తండాలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లును వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఉచిత కరెంటు, రేషన్ కార్డుల మంజూరు, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఆరోగ్య శ్రీ,,రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ ఇలా అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సీఎం రెవంత రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం లో చేపడు తుండగా పల్లెలు ప్రగతి వైపు పరుగులు పెడుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రా రెడ్డి, కొడంగల్ ాావీజ సభ్యుడు బలిజ మల్లేష్, గ్రామ సర్పంచులు వెంకటయ్య, డాక్య నాయక్ , గోపాల్ రెడ్డి, మాజీసర్పంచ్ మహిపాల్, ప్రవీణ్,మాజీ ఎంపీటీసీ అంజిలయ్య, గొల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# హరేకృష్ణ మంత్ర ఉచ్చారణతో మారుమోగిన సంకీర్తన



జహీరాబాద్, ఏప్రిల్ 19:(వుదయం) జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన 203 వ నగర సంకీర్తన హరేకృష్ణ మహామంత్ర ఉచ్చరణతో మారువెాగింది. జహీరాబాద్ పట్టణంలోని అదర్శ్ నగర్ కాలనీ లోని పార్క్ లో ఏర్పాటు చేసిన నగర సంకీర్తన అక్షయ తృతీయ సందర్భంగా భక్తులు 16 మాలలు జపం చేశారు. 'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే ' అనే షోడషోప మంత్రాన్ని 1728 సార్లు జపించారు. ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి శ్రీ గోకులేష్ దాస ప్రభుజీ నేత్రుత్వంలో ఈ మహాజప యజ్ఞ కార్యక్రమం సాగింది. అక్షయ తృతీయ రోజున మహామంత్రాన్ని జపించడం ద్వారా పదివేల రెట్ల శక్తిని పొందుతారని, విశేష పర్వదినాలలో ఈ మంత్ర శక్తి అద్వితీయమని పేర్కొన్నారు. శ్రీల ప్రభుపాద భక్తి వేదాంత స్వామి ఆశీర్వచనలతో అందరూ సుభిక్షంగా ఉండాలనే తలంపుతో రెండున్నర గంటల పాటు ఈ యజ్ఞ క్రతువును చేపట్టినట్లు తెలియజేసారు. ప్రతి వారం వచ్చే భక్తులతో పాటు కాలనీలోని చాలామంది భక్తులు ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్త బృందం ఆలపించిన కీర్తనలకు నృత్యాలు చేస్తూ తన్మయ్యత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా రతన్ మెడికల్స్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రతన్ మెడికల్స్ యజమాని రాంరతన్ సార్డా భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. హుగ్గెల్లి లోనూ ఘనంగా 168 వ పల్లె సంకీర్తన ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 168 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. చిన్నారుల హరేకృష్ణ కేరింతల మధ్య గ్రామమంతా శోభాయాత్ర నిర్వహించారు.ఆంజనేయ స్వామి మందిరం నుండి ప్రారంభమైన పల్లె సంకీర్తన మల్లన్న గుడి, జిల్లాపరిషత్ స్కూల్, ఊరడమ్మ దేవాలయాల మీదుగా తిరిగి ఆంజనేయ స్వామి మందిరానికి చేరుకొంది. భక్త బృందం నర్సింహా ప్రణామంతో కార్యక్రమం ముగించారు.

# నేటి నుండి ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలు, పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి)తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (ూాూ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ూాజ (పదో తరగతి) మరియు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20వ తేదీ (సోమవారం) నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 27వ తేదీ వరకు కొనసాగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.ఆదివారం డిఈఓ రమేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా పరీక్షల వివరాలను వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా మండలం విద్యాధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా ఏర్పాటు చేసినట్లు వివరించారు.పరీక్షల సమయాల విషయానికి వస్తే, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులు కనీసం పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారికి ప్రవేశం ఉండదని డిఇఓ స్పష్టం చేశారు.జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ కేంద్రాల్లో మొత్తం 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని, పరీక్షలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా ఓపెన్ స్కూల్ ూాజ పరీక్షలకు మొత్తం 492 మంది విద్యార్థులు హాజరుకానుండగా, ఇంటర్మీడియట్ పరీక్షలకు 1097 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరందరికీ హాల్ టికెట్లు ఇప్పటికే జారీ చేయబడినట్లు, విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డును తీసుకురావాలని డిఇఓ సూచించారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లకు అనుమతి లేదని, ఆయన స్పష్టం చేశారు. అలాగే కాపీ కేసులను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించామని, అవసరమైతే వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ణజూా విద్యార్థులకు పలు సూచనలు చేశారు.
పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, సమయపాలన పాటించాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు.
మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని హెచ్చరించారు.మొత్తానికి, నాగర్ కర్నూల్ జిల్లాలో ూాూ పరీక్షలు సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అన్ని విధాలుగా సిద్ధమైందని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.

# 20 నెలల్లో పేట జిల్లా సస్యశ్యామలం
## యుద్ధ ప్రాతిపదికన మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పనులు
### మంత్రి వాకిటి శ్రీహరి



దామరగిద్ద ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథ కాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామనీ మరో 20 నెలల్లో నారాయణపేట జిల్లా ను సస్యశ్యామలం చేస్తామ ని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమా భివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.ఆదివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద వద్ద కానుకుర్తి రిజర్వాయర్ కు ఆయన భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథ కాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. గత ప్రభు త్వ దౌర్భాగ్యం వల్ల పాల మూరు రైతులు ఆగమైపో యారని మండి పడ్డారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకాన్ని మొదటి విడతను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నార న్నారు. అందులో భాగంగానే మక్తల్ నారాయణపేట కొడం గల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని లక్ష్యంతో ముందు కు సాగుతున్నామని తెలిపా రు. రైతుల బాధలు తెలిసిన వాడిగా ఈ ప్రాంత బిడ్డ అయినందుకే మక్తల్ నారా యణపేట కొడంగల్ ఎత్తి పోతల పథకం పూర్తి చేస్తా మని హామీనిచ్చారు. భారత దేశ చరిత్రలో నిలిచిపోయేలా రైతుల భూములకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభు త్వం అని తెలిపారు. రాజకీ య పార్టీలకు అతీతంగా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుకోవడం అభినందనీ యమన్నారు. 4,500 కోట్ల బడ్జెట్ తో ఈ ప్రాజెక్టు ను పూర్తి చేస్తున్నామన్నారు. మరో 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ఇక్కడి ప్రాంత మంతా సస్యశ్యామల మవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన కానుకుర్తి గ్రామం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడాన్నీ భవిష్యత్ తరా లు ఆదర్శంగా తీసుకుంటా యని పేర్కొన్నారు. మీ నిర్ణయాన్ని రాబోయే తరాలు స్మరించుకుంటాయని కితా బునిచ్చారు.ఇక్కడి రైతులకు వందనం చేస్తున్నామని, ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన కుటుంబాలకు బాధ్యతతో అండగా ఉంటా మని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని హామీని చ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి,కానుకుర్తి సర్పంచ్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచులు,అధికారులు రైతులు పాల్గొ న్నారు.

## చిట్టిగిద్దలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం -- పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం: పామేన భీమ్ భరత్



చేవెళ్ల ఏప్రిల్ 19 వుదయంనవాబ్‌పేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో పోతురాజు రాధాకృష్ణ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మెథడిస్ట్ చర్చ్ మరియు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, సర్పంచ్ నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు గణపురం ప్రసాద్, చించల్‌పేట్ సర్పంచ్ అనంత రాములు, శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు బసవేశ్వర జయంతి వేడుకలు



నారాయణపేట ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) సమాజానికి మార్గ దర్శనం చేసిన శ్రీ బసవేశ్వర జయంతి నీ ఈ నెల 20 న నిర్వహించేందుకు నారాయ ణపేట లో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్భమును పురస్కరించుకోని నారాయణపేట సరాఫ్ బజారులో వెలసిన శ్రీ బసవేశ్వర వీరభద్రస్వామి వారి ఆలయములో శ్రీవారికి ఉదయము 7 గంటల నుంచి 9 గంటల వరకు రుద్రాభిషేకము అష్టోత్రము మహా మంగళహారతి, నివేధన, తదుపరి 10 గంటలకు శ్రీ వారి ఆలయమునందు పతాకావిష్కరణ, ఉదయశీ 11: 30 లకు శ్రీవారి డోలారోహణము, సాయంత్రము 6 గంటలకు శ్రీవారి చిత్రపటముతో కాడేద్దుల జతలతో ఊరేగింపు నిర్వహింకానున్నట్లు వ్యవస్థాపక ధర్మకర్త మఠం బసయ్య స్వామి తెలిపారు. ఈ ఉత్సవాల్లో పట్టణ వీరశైవ కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొని బసవేశ్వర స్వామి కృపాశీస్సుల పోశీది తీర్ధ ప్రసాదములు స్వీకరించి ధన్యులు కావాలని కోరారు.


## దౌల్తాబాద్‌లో దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు



దౌల్తాబాద్ఏప్రిల్19(వుదయం): మండలంలో మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ--2026 తరగతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింత సంతోష్, దిశ సభ్యుడు భాగన్న గారి రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమా రెడ్డి ముఖ్య వక్తలు గా పాల్గొని పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలు, నాయకత్వ నైపుణ్యాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పోతురాజు కిషన్, మాజీ ఎంపీపీ రామస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కర్ణాకర్, ఉపాధ్యక్షులు మిర్గం రమేష్, బోట్ల లక్ష్మణ్, మాజీ ఉపాధ్యక్షులు గడ్డమీ స్వామి, మండల కార్యదర్శి డాక్టర్ కిషన్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, శక్తి కేంద్రం ఇంచార్జ్ బోరింగ్ శీను, భూత అధ్యక్షులు కుమార్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల ద్వారా కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించుకుని, ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేయాలని నాయకులు సూచించారు.

## పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి

### చికిత్స నిమిత్తం 4 లక్షల రూపాయలు ఎల్ ఓ సి అందజేత -గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.



వెల్దండ:- మండల కేంద్రానికి చెందిన నూతనగంటి సంపత్ ఎస్/ఓ సత్యనారాయణ అనే బాధితుడికి ఎల్‌ఓసీ 4,00,000/- లక్షల రూపాయల చెక్కును హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారం తో బాధిత కుటుంబానికి సహకారం అందించామని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్ , నూతన గంటి కుమార్, రమేష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన కార్యక్రమం...



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పద్మపురి కాలనీలో గల పటేల్స్ యూత్ సంఘ స్థలంలో హిందూ సమ్మేళన కార్యక్రమం శనివారం పట్టణానికి చెందిన 22 23 24 వార్డులకు చెందిన ప్రజలతో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దండి స్వామి విచ్చేశారు ఈకార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ టేకుల శిరీష నరేష్ 23వ వార్డు కౌన్సిలర్ ముప్పాల ఉమాదేవి ప్రభాకర్ 24వ వార్డు కౌన్సిలర్ శీలం జయలక్ష్మి వేణుగోపాల్ దంపతులతో పాటు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ స్థానిక ఆయా వార్డులకు చెందిన ప్రజలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్యక్రమ నిర్వహణకు స్థలాన్ని ఇచ్చినందుకు మున్నూరు కాపు సంఘ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## 100 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన రోహిణి



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాముల ప్రవీణ్ లక్ష్మి దంపతుల కుమార్తె శ్రీరాముల రోహిణి హనుమకొండ జిల్లాలో జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఫెడరేషన్ కప్ లో భాగంగా అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం మహిళా విభాగంలో బంగారు పతకం సాధించగా కోరుట్ల పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నేతలు నీలి శ్రీనివాస్ బండారి శంకర్ నీలి గంగారం ఉ ప్పాల నాగరాజు జాప వేణు బండారి శ్రీనివాస్ జీవన్ మని సాయి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బోగ శ్రావణి



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) డిల్లీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి కరీంనగర్ -- జగిత్యాల జాతీయ రహదారి (ఎన్ హెచ్ 563) పనుల పురోగతిని వేగవంతం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ ప్రస్తుతం జగిత్యాల జిల్లా శ్రావణి ఈ సందర్భంగా ప్రజలు కరీంనగర్ కు ప్రయాణించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని వినతిపత్రం అందజేసినట్లు బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి తెలిపారు అనంతరం మహిళా బిల్లు పై ప్రతిపక్షాలు చేసిన కుట్ర గురించి మాట్లాడారు

## లిటిల్ జీనియస్ హైస్కూలు లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) లిటిల్ జీనియస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం కోరుట్ల పట్టణ పిబి గార్డెన్స్ లో ఆదివారం పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ అధ్యక్షతన నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం ప్రత్యేక ఆహ్వానితులుగా మాస్ట్రో కాలేజ్ కరస్పాండెంట్ ఆకుల రాజేశ్ పిఆర్బిఎం కాలేజ్ కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా గంగుల నరేశం మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యను అందిస్తున్న లిటిల్ జీనియస్ ను అభినందించారు విద్యార్థులు ఉన్నతంగా వుండాలని విలువలను పెంచుకుంటూ ఉత్తమంగా ఎదగాలని ఆకాంక్షించారు విద్యార్థులు ఆటపాటలతో చూపరులను అలరించారు సందేశాత్మక ఆలోచనాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం అలరించారు ఈకార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు ఛీఫ్ అడ్వైజర్ కటుకం శంకర్ ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్స్ లావణ్య జ్యోతి ఉపాధ్యాయులు బాడె సుధాకర్ ప్రమీల జీవిత నరేష్ మహేష్ జగన్ రాజేష్ సోహేల్ గౌతమ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనులు ప్రారంభం...

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) త్వరలోనే సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనులు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు ఆదివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారుల తో కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు గత సమావేశం తర్వాత జరిగిన పనులను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం బండ్ నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అధికారులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సూచించారు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాల రైతులకు సాగు త్రాగునీటి అవసరాలను తీర్చే కీలక ప్రాజెక్ట్ అయిన కలికోట సూరమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు పనుల అమలు పర్యవేక్షణకు ప్రతి 11 రోజుకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు ఈ సమావేశాల్లో పనుల పురోగతి ఎదురవుతున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై చర్చించి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు ఇరిగేషన్ అధికారులు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాభివృద్ధికి ప్రతాప్ రెడ్డి కృషి

మహాదేవపూర్ ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మడక ప్రతాప్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అహర్నిశలు కృషి చేస్తున్నారు గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థంగా సేవలందిస్తూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో స్థానిక నాయకులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ గ్రామాన్ని సుందరవణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ప్రతాప్ రెడ్డి అందించే నిస్వార్థ సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల కాలంలో మడక ప్రతాప్ రెడ్డి ను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా మడక ప్రతాప్ రెడ్డి వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గ్రామ అభివృద్ధికి నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు ఇందులో భాగంగా కిష్టారావుపేట రోడ్డుకు సంబంధించి డి ఎం ఎఫ్ టి నిధులు మూడు కోట్ల 20 లక్షల రూపాయులు, బాలుర ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి మరుగుదొడ్ల నిర్మాణానికి ఐదు లక్షలు, బాలికల పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణానికి ఐదు లక్షలు, పాఠశాల ప్రహరీ గోడలకు ఎస్.ఆర్.ఎల్ నిధులు 35 లక్షలు, పాఠశాల మరమ్మతులకు 3 లక్షల 75000, గిరిజన పాఠశాలకు ఐదు లక్షలు, గడి హనుమాన్ టెంపుల్ కమ్యూనిటీ హాల్ కు ఐదు లక్షలు గ్రామపంచాయతీ నూతన భవనానికి 20 లక్షల రూపాయలు, ఎస్సీ కాలనీ అంగన్వాడి భవనానికి 16 లక్షలు, ఎస్టి కాలనీ అంగన్వాడి భవనానికి 12 లక్షలు, సూరారం గ్రామంలో 15 లక్షలు డబుల్ రోడ్డు నిర్మాణం, కిష్టారావుపేట రోడ్డు సైడ్లకు మట్టి వేయడానికి ఐదు లక్షలు ఎస్సీ కాలనీకి ఐదు లక్షలు హనుమాన్ టెంపుల్ కమ్యూనిటీ హాల్ తోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంథని నియోజక అభివృద్ధికి అహర్నిశలు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని మహాదేవపూర్ మండలానికి సంబంధించి సూరారం గ్రామానికి మంజూరు చేసిన నిధులే నిదర్శనమని అన్నారు ఈ సందర్భంగా మంథని నియోజకవర్గం శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధిలో దూసుకుపోతుందని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే కాక నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తు గ్రామ అభివృద్ధి కోసం తనతోపాటు కృషి చేస్తున్న స్థానిక నాయకులకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

# గుంట నక్కలు మీరే...

### ప్రజా సమస్యలపై సింహాల ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... నేరేళ్ల కు వస్తా కేటీఆర్... దళితులపై జరిగిన దాడికి సమాధానం చెప్పాలి... ధర్మపురికి రా... అభివృద్ధి ఏమిటో చూపిస్తా... జగిత్యాల మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాలలో నిర్వహిస్తున్న సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు జగిత్యాల వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలుగా అక్రమంగా అవినీతి ద్వారా డబ్బులు సంపాదించి జగిత్యాల జైత్రయాత్ర పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు 2018 లో కొండగట్టు ఘాట్ రోడ్ లో జరిగిన ప్రమాదంలో 60 మంది మరణిస్తే ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ బాధితులను పరామర్శించలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు రెండు సంవత్సరాల నాలుగు నెలల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వంపై బావ బావ మరుదులు గుంట నక్కల్ల తయారై విషం కక్కుతున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఏకవచనంతో సంభోదిస్తున్నారని మరో మారు రేవంత్ రెడ్డి ని ఇలా సంబోధిస్తే ఊరుకునేది లేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న జానారెడ్డి మల్లు భట్టి విక్రమార్క ఇలాగే ప్రవర్తించారా అని మంత్రి ప్రశ్నించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేసి కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కేటీఆర్ హరీష్ రావులు ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అన్నారు 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత కేటీఆర్ హరీష్ రావులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు వీరిని విశ్వసించడం లేదని మంత్రి అన్నారు మున్సిపల్ ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో ఓటమి చెందారని వరుస ఓటములు తట్టుకోలేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అన్నారు ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ రేవంత్ రెడ్డి సింహంలా ముందుకు సాగుతున్నారన్నారు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని గొంతెత్తిన నాయకులు రేవంత్ రెడ్డి అని మంత్రి అన్నారు తాను ధర్మపురి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణ చేస్తున్నారని అభివృద్ధి అంటే ఏమిటి చూపిస్తా ధర్మపురి రావాలని అంటూ కేటీఆర్ కు మంత్రి సవాల్ విసిరారు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఏనాడు ఆ సంక్షేమం గురించి పట్టించుకోలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ వసతి గృహాలకు ఒకదానికి కొప్పుల పక్కా భవనం నిర్మించలేదని మంత్రి ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి గౌరవం ఇచ్చి మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు తాను త్వరలోనే సిరిసిల్లకు వస్తానని నేరెళ్ల దళితులపై జరిగిన దాడి పై ప్రశ్నిస్తానని దీనికి అప్పుడు అధికారంలో ఉన్న కేటీఆర్ సమాధానం చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే సభలో 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏం చేశారనే వివరణ ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కోడి గుడ్డు మీద ఈకల పీకే రకం హరీష్ రావు కేటీఆర్ లదని 2014 లో దనిక రాష్ట్రాన్ని నేడు అప్పుల కుప్పగా మార్చారని ప్రజలు ఇచ్చిన తీర్పు కు కెసిఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారని సంక్షేమ పథకాల అమలు తో రేవంత్ రెడ్డి సర్కార్ మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు సొంత డబ్బా కొడుతూ గద్దె నెక్కలని బిఆర్ఎస్ అనుకుంటుందని కంతోన్మెంట్ ఎన్నికల్లో 3 వ ప్లేస్ జూబ్లీ హిల్స్ లో 25 వేల ఓట్ల తో ఓటమి చెందిన బిఆర్ఎస్ ఎప్పుడు జగిత్యాల చరిత్ర పేరుతో ఏంసాధించబోతుందని ప్రశ్నించారు సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని నియోజకవర్గ పునర్విభజన విషయంలో దక్షిణ భారత దేశ నష్టానికి జరుగుతున్న విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేవనెత్తారని 2011 2023 లో మహిళ రిజర్వేషన్ బిల్లు కు కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉందని రాష్ట్రంలో బిఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ అహంకారం తో ఉన్నాయని జగిత్యాల సభ సొంత ఎజెండా తో నిర్వహిస్తున్నారు ఆది ప్రజల ఎజెండా ఎంత మాత్రం కాదని ఆది శ్రీనివాస్ తెలిపారు వరద కాలువను ఎల్లంపల్లి ద్వారా నింపితే ఆది కూడా కాళేశ్వరం అని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు క్రాస్ బ్రీడ్ హై బ్రీడ్ అనే పదాలు బిఆర్ఎస్ నాయకులకే వర్తిస్తాయని పార్టీ పిరాయింపుల పితామహుడు కేసీఆర్ అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ను కేసీఆర్ ను అత్యధిక సార్లు విమర్శించిన జీవన్ రెడ్డి నేడు అత్యంత ఆప్తుడు అయ్యాడని బతుకమ్మ మీద లిక్కర్ పెట్టీ బతుకమ్మ ఆడుతారని కవితమ్మను జీవన్ రెడ్డి విమర్శించిన విషయాన్ని గుర్తు చేశారు కేటీఆర్ ను లోఫర్ అన్నందుకు జీవన్ రెడ్డి ని పార్టీ లోకి ఆహ్వానిస్తున్నారా అని ప్రశ్నించారు మాజీ జెడ్పీ చైర్మన్ తండ్రి పైన 2011 లో రౌడీ షీట్ ఓపెన్ చేసింది నిజం కాదా అని అన్నారు నా చొరవ తో షీట్ తీయించినది వాస్తవం కాదా అని ప్రశ్నించారు గోపాలరావు పెట్ పాఠశాలలో చెట్లు కొడితే విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టింది నిజం కాదా అని అన్నారు ఎల్ రమణ పై లిక్కర్ ధన ప్రవాహం తదితర అంశాల పై వారి కుటుంబ సభ్యుల పై క్రిమినల్ కేసు పెట్టించారు వాణి నగర్ లో బిఆర్ఎస్ కార్యకర్తలు కూర్చునే కుర్చీలు తీసి డంపింగ్ యార్డు కు తరలించారు హన్సిపూర్ రాజేశ్వరరెడ్డి ధరూర్ దామోదర్ రావు ల పై తప్పుడు కేసులు పెట్టించారు నాకు అనుకూలంగా ఉన్న ఉద్యోగులను దూర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేశారు నాది మొదటి నుండి రాజకీయ కుటుంబం అక్రమ సంపాదన అహంకారంతో కేటీఆర్ మాట్లాడుతున్నారుని 2014 లో జగిత్యాల లో గెలిచే అభ్యర్థి లేకుంటే నన్ను పిలిచి టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు రాజకీయాలలోకి వచ్చాకా మావి మా కుటుంబ సభ్యులు ఆస్తులు తగ్గాయి తప్ప పెరగలేదని ఎలాంటి విచారణ అయినా సిద్ధం అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ గౌడ్ ను నిలబెట్టి జీవన్ రెడ్డి కి క్రాస్ ఓటు వేయించిన మీరు క్రాస్ బ్రీడ్ నాయకులు అని అన్నారు సీనియర్ కాంగ్రెస్ గా ఉండి జీవన్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో శ్రీనన్న కొడుకు అని అరవింద్ కు బీజేపీ తో కుమ్మక్కు అయ్యాయి వారు క్రాస్ బ్రీడ్ జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నానని ఈ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూం మెడికల్ కళాశాల రొల్లవాగు కు నిధులు మంజూరు చేయటం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ కి రెండవ సారి అత్యధిక మెజార్టీ స్థానాలు వచ్చినా ఎందుకు చేరికలు ప్రోత్సహించారని ప్రశ్నించారు 2009 నుండి జగిత్యాల పట్టణం చుట్టుపక్కల జీవన్ రెడ్డి కి ఎప్పుడూ మెజార్టీ రాలేదని చొక్కా రావు శ్రీరంగ రావు ల రాజకీయ వారసత్వం నాది అని క్రాస్ ఓటు వేయించిన మీరు క్రాస్ బ్రీడ్ అని అన్నారు బిఆర్ఎస్ ను అణువణువునా వ్యక్తి గతంగా విమర్శించిన జీవన్ రెడ్డి మీకు ఆప్తుడు ఎప్పుడు అయ్యాడుని ప్రశ్నించారు ఖాదీ బోర్డులో 12 కోట్లు స్కాం మోసం చేశాడని విద్యాసాగర్ రావు పై కామెంట్స్ చేసిన జీవన్ రెడ్డి ని బుజాల మీద మోస్తా అంటావా సంజయ్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బిఆర్ఎస్ ను కాదని క్రాస్ ఓటు వేసిన విద్యాసాగర్ రావు సస్పెండ్ కూడా అయ్యారు మీరు కదా క్రాస్ బ్రీడ్ అని అన్నారు కల్వకుంట్ల కుటుంబం వచ్చిన తర్వాతనే వారి అహంకార మాటలతో రాష్ట్రంలో వెలమ జాతీ గౌరవం తగ్గిందని చొక్కారావు ఎంఎస్ఆర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హుందా గా రాజకీయం చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ టిపిసిసి సెక్రెటరీ శంకర్ పట్టణ అధ్యక్షులు కొత్తమోహన్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి సీనియర్ నాయకుడు దామోదరావు గట్ల సతీష్ మన్సూర్ బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి...

### సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటిజన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక కమిషన్ ఉంటేనే సీనియర్ సిటిజన్ల హక్కులు పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడినా వారి మృతి పై విచారణ జరిపించాలని ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని వయోవృద్ధుల రక్షణ పోషణ చట్టంలో కేంద్రం 2019 లో చేసిన ప్రయోజనకర సవరణల బిల్లును 7 ఏళ్ళు గడిచినా పార్లమెంట్ లో పెట్టి అమోదింపజేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉ పాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు కార్య నిర్వాహక కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ ఎండి యాకూబ్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బాల సంకుల రాజేశ్వర్ ధర్మపురి అధ్యక్షులు కే గంగాధర్ కార్యదర్శి దుబ్బేశం నాయిని సంజీవ రావు కరుణ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో 7 రోజుల సంక్షేమ వారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహణ
- వసతి గృహాల్లో పటిష్ట కార్యాచరణ
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు




మెదక్, ఏప్రిల్ 19, (వుదయం) మెదక్ జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్డీవోలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వారాన్ని పటిష్ట ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుధ్యం, మరమ్మత్తులు, వంటగది సదుపాయాల మెరుగుదల చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని,తల్లిదండ్రులు –ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.